నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు



## పసిడి వ్యాపారంలో
# పక్కా దగా..!!

బంగారు నగలు తయారీలో వర్తకుల దోపిడీ మూడు పూలు ఆరు కాయల చందంగా తరుగు దగ్గర నుంచి మజూరి వరకు బంగారు వ్యాపారులు వినియోగదారులను ఎడాపెడాదో చేస్తున్నారు. నగల తయారీలో రాగి, వెండి ఎక్కువగా కలిపి బంగారం రేటు వసూలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నగల తయారీలో మాసాలు జరుగుతున్న తనిఖీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జువెలరీ షాపుల యాజమాన్యం అనుసరిస్తున్న అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.. కోట్లలో గండిపడుతోంది. కొంతమంది వ్యాపారులు అక్కడక్కడ దొంగ బంగారాన్ని కూడా కొనుగోలు చేసి దాన్ని కరిగించి రూపురేఖలు మార్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఘనులు కూడా ఉన్నారు. అక్రమార్కుల వల్ల పసిడి జీరో వ్యాపారం లోకి వెళ్ళిపోయింది. హాల్ మార్క్ నిర్ణయించే బి ఎస్ ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం కూడా సక్రమంగా పనిచేయక పోవడంతో అక్రమార్కుడు ఇస్తారాజ్యంగా చెల రేగిపోతున్నారు.. మెరుగు పేరుతో బంగారాన్ని బాగా కరగదీసి ఎగరేసుకు పోతున్నారు. అలా కరగదీసిన బంగారు 70 శాతం పసిడి, మిగిలింది కల్తీ ఉంటున్నట్లు తెలుస్తోంది. దీంతో నమ్మకం, నకిలీ ఒకటిగా మారాయనే విమర్శ వినవస్తోంది...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- జోరుగా జీరో వ్యాపారం
- బిల్లు లేకుండా విక్రయాలు
- తరుగు పేరుతో పెద్ద ఎత్తున మోసం
- తూకంలోనూ చేతివాటం
- జీఎస్టీకి ఎగనామం
- కేడియం నిర్ధారణలో తేడాలు

వినియోగదారుని నమ్మకంపైనే అధారపడి నడిచే బంగారం నగల తయారీ, విక్రయాల్లో కల్తీ రాజ్యమేలుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పట్టణాల్లో నాణ్యతలేని బంగారం, కాకి బంగారం విక్రయాలతో, కొనుగోళ్లతో ప్రజలు మోసపోతున్నారు. వ్యాపారులు నాణ్యత తక్కువగా ఉన్న బంగారం వినియోగదారులకు అంటగడుతూ.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. బంగార వ్యాపారులు చాలా మంది రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ పన్నులు కూడ ఎగవేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఖజానాకు కోట్లాది రూపాయలు కన్నం పడుతోంది. అంతేకాక వాణిజ్య పన్నుల శాఖ పన్నుల చెల్లింపులోనూ, ఆదాయ పన్నుల చెల్లింపులోనూ, ఎగనామం పెడుతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బంగారం నగల హాల్‌మార్క్ నిర్ణయించే బిఎస్ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం మిగతా 3వ పేజీలో

## వర్గీకరణ సహించేది లేదు : చెన్నయ్య



- వర్గీకరణ క్రిమిలేయర్ తో ప్రతి ఒక్కరికి నష్టం
- వర్గీకరణ చట్ట వీరత్వం
- సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తాం
- మాలల మహాగర్జనలో మాల నాయకులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దళితులలో మాల మాదిగలగా ఉన్న కులాలను విభజించి పాలించు అనే పాటించి రాజకీయ నాయకులు నాటకాలు ఆడుతున్నారని మాలల మహాగర్జన చైర్మన్ ఉప్పులేటి ఉప్పులేటి దేవి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య,, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు అన్నారు. పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటున్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా సభాస్థలికి వేల సంఖ్యలో మాలలు చేరుకొని విజయవంతం చేశారని తెలిపిన వారు, మాలలు ఇప్పటికైనా మేలుకొని వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు క్రిమిలేయర్ ను అడ్డుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన అన్ని సభలలో రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా కాకుండా అడ్డగోలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసందుల్లో పనిచేస్తూ వారి వత్తాసు పలుకుతున్న ఆంధ్రప్రదేశ్లో కూటమి మిగతా 3వ పేజీలో




## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లు గుణాత్మకంగా పరిష్కరించి ఫిర్యాదుదారుల సంతృప్తి స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , గంగరాజు ప్రజల నుండి 162 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. సక్రమంగా పరిష్కరించకుండా అసమగ్ర సమాచారంతో పిటిషనర్ కు వివరాలు పంపి పిటీషన్ క్లోజ్ చేస్తే సంబంధిత క్షేత్ర సిబ్బందితో పాటు జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరిష్కరించిన పిటీషన్లకు సంబంధించి సిఎంఓ నుండి అధికారులు పిటీషన్ల దారుల నుండి అభిప్రాయాలు సేకరించి వారి సంతృప్తి స్థాయిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల పిటిషన్ దారుల దరఖాస్తులను గుణాత్మకంగా పరిశీలించి వారి సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తమ సమస్యల పరిష్కారానికి పిటిషన్లు అందించేందుకు వచ్చిన దివ్యాంగుల పిటీషన్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ దివ్యాంగుల వద్దకే వెళ్ళి స్వయంగా స్వీకరించారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు.



ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శేషశ్రీ , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , డీఆర్డీఏ పీడీ టి.వి.విజయలక్ష్మీ , డిఎస్ఓ కోమలి పద్మ, డి సి హెచ్ ఎస్ మయానా మజీదాబి, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్ , డిసిఓ వీరాచారి, ఎల్ డి యం మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్తును ఆదా చేయాలి : కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు – 2024లో భాగంగా రూపొందించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి సోమవారం. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి ఆదాను ప్రతి ఒక్కరూ పాటించి భావితరాలకు ఇంధన వనరులను అందించాల్సి వుందన్నారు. విద్యుచ్ఛక్తి ఆదాలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 14 నుండి 20 తేది వరకు జరిగే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలపై ప్రజలకు విరివిగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఖాజావలి ఎస్. ఈ ఆపరేషన్ ఏ. వి. ఎల్. ఎన్. మూర్తి , సీఆర్డీఏ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం , ఇ. ఇ శ్రీనివాస బాబు , నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ వి. కృష్ణా రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముస్తాక్ అహ్మద్ , హుస్సేన్ ఖాన్ , గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపహరణకు గురై.. చాకచక్యంగా తప్పించుకున్న బాలిక



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా వెంగళరావునగర్‌లో బాలిక అపహరణం కలకలం రేపింది. ఆమె తల్లికి రోడ్డు ప్రమాదం జరిగిందని చెప్పి గుర్తు తెలియని దుండగులు బాలికను కారులో తీసుకెళ్లారు. విజయవాడ మీదుగా బాలికను తీసుకెళ్లేందుకు ముఠా ప్రణాళిక వేసింది. విజయవాడ బస్టాండ్ వద్ద కారు ఆపి.. ముఠా సభ్యులు భోజనానికి వెళ్లారు. కారు డోర్‌కు లాక్ పడకపోవడంతో బాలిక తప్పించుకుంది. విజయవాడ బస్టాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందికి బాలిక విషయాన్ని వివరించింది. వెంటనే స్పందించిన ఆర్టీసీ సిబ్బంది కిడ్నాపర్ల నుంచి బాలికను రక్షించారు. విషయం తెలుసుకున్న కిడ్నాపర్లు కారును అక్కడే వదిలి పరారయ్యారు. ఈ ఘటనపై ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కిడ్నాపర్లు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు.

## ఎన్ఎస్పీ కాలంలో మృతదేహం



**శావల్యాపురం మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం మతుకుపల్లి గ్రామం పిట్టం బంద ఎన్ఎస్పి కెనాల్‌లో దొరికినటువంటి మృతదేహం మృతుడి ఆచూకీ లభ్యం మృతుడు వినకొండ గ్రామం నాగిరెడ్డిపల్లి చెందినటువంటి దాసరి వంశీగా తండ్రి మరియదాసు వయసు 21 సంవత్సరములు మృతుడు ఐటిఐ వరకు చదువుకొని ప్రస్తుతం వినుకొండలోని హెచ్.పీ గ్యాస్ గూడెం నందు డెలివరీ బాయ్ గా పని చేస్తున్నట్లు మృతుడి బంధువులు ఈరోజు మృతుడిని ప్రభుత్వ ఆసుపత్రి వినుకొండ నందు గుర్తించి వివరాలు తెలియజేసినారు.

## క్షతగాత్రులను పరామర్శించిన అంబటి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పలపాడు పక్షుల కేంద్రం మాజీ చైర్మన్ అనిల్ కుమార్ తండ్రి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సోమవారం గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి రాక ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** మంగళగిరి లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17వ తేదీన భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, ఎయిమ్స్ డైరెక్టర్ డా.మాదభ నందకర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ లతో కలసి పరిశీలించారు. ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమంలో భారత దేశ రాష్ట్రపతి గౌ. ద్రౌపది ముర్ము మరియు రాష్ట్ర గవర్నర్ గౌ.సయ్యద్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున స్నాతకోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను పరిశీలించి సూచనలు అందజేశారు. స్నాతకోత్స వంలో పట్టాలు పొందిన విద్యార్థులు రాష్ట్రపతి గారితో తీసుకొనే ఫోటో సెషన్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే విఐపీ లు, అధికారుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేసారు. ఫైర్ సేఫ్టీ వెహికల్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి సూచించారు. గౌరవ భారత రాష్ట్రపతి గారు పాల్గొనే ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, డిఎంహెచ్ఓ డా కె.విజయ లక్ష్మీ, డిఎస్ఓ పి.కోమలి పద్మ, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నటరాజ్, అడిషినల్ ప్రొఫెసర్ శంకరన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కిల్లర్ లేడి.. క్రైమ్ సీన్ రేంజ్‌లో అన్నదమ్ముల హత్యలు




**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక బ్యూరో :** పల్నాడు జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ యువతి కిరాతకం పోలీసులనే నివ్వెరపోయేలా చేసింది. కుటుంబ ఆస్తితో పాటు తండ్రి పెన్షన్‌కు అడ్డు తగులుతున్నారనే అక్కసుతో ఓ యువతి తన అన్న, తమ్ముడిని ప్లాన్ ప్రకారం హత్య చేసింది. అనంతరం, శవాలను కూడా మాయం చేసింది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల ప్రకారం..'పల్నాడు జిల్లాలోని నకరికల్లు యానాది కాలనీకి చెందిన పౌలు రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. నకరికల్లు గిరిజన స?ంక్షేమ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలోనే ఆయన పక్షవాతంతో కొద్ది నెలల క్రితమే చనిపోయారు. పౌలు రాజు భార్య కొన్నేళ్ల క్రితం చనిపోయారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పౌలురాజు పెద్ద కుమారుడు గోపీకృష్ణ, బొల్లాపల్లి మండలం, బండ్లమోటు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. రెండో సంతానమైన కుమార్తె కృష్ణవేణి పెళ్లైన తర్వాత కుటుంబ కలహాలతో భర్తను వదిలి పుట్టింట్లో ఉంటోంది. మూడో సంతానం దుర్గా రామకృష్ణకు వివాహమైనా కుటుంబ కలహాలతో భార్య విడిచి పెట్టింది. పెద్ద కొడుకు గోపీకృష్ణ భార్య కూడా అతడిని విడిచిపెట్టడంతో ముగ్గురు తండ్రి దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలో తండ్రి చనిపోయిన తర్వాత అతని ఆస్తికోసం ముగ్గురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆస్తితో పాటు ఆర్థిక ప్రయోజనాల కోసం ముగ్గురు సంతానం ఘర్షణ పడుతున్నారు. అనారోగ్యంతో ఉన్న తండ్రిని తానే చూసుకున్నందున తండ్రి డబ్బు మొత్తం తనకే దక్కాలని కుమార్తె గొడవ పడుతోంది. అయితే, ఆస్తిని తన సోదరికి ఇచ్చేందుకు అన్నదమ్ములిద్దరూ అంగీకరించలేదు. ఈ విషయంలో కూడా వారి మధ్య పలుమార్లు గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. దీన్ని మనసులో పెట్టుకున్న కృష్ణవేణి.. ఆస్తిని దక్కించుకోవాలన్న దురుద్దేశంతో అన్నదమ్ములను హత్య చేయాలని ప్లాన్ చేసింది. ఈ క్రమంలోనే వారిని కిరాకతంగా హతమార్చింది. గోపీకృష్ణకు మద్యం తాగే అలవాటు ఉండటంతో డిసెంబర్ 10న అన్నకు అతిగా మద్యం తాగించి మెడకు చున్నీ బిగించి హత్యచేయగా.. తమ్ముడిని నవంబరు 26న కాల్వలో తోసేసి చంపేసింది. వీరి మృతదేహాలు ఇప్పటి వరకు దొరకలేదు. ఇదిలా ఉండగా.. నకరికల్లులో మరో వ్యక్తితో కృష్ణవేణికి సంబంధం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అతడితో సాయంతో వారిని హత మార్చినట్లు తెలుస్తోంది. ఇక, కానిస్టేబుల్ గోపీకృష్ణ బండ్లమోటు పీఎస్‌కు విధులకు హాజరు కాకపోవడంతో వారి హత్య వ్యవహారం బయటకు వచ్చింది. వారి మృతదేహాలను ఏం చేసిందనేది తెలియాల్సి ఉంది. పోలీసులు.. కృష్ణవేణిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# డ్రైన్ టు డ్రైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతన రోడ్లను డ్రైన్ టు డ్రైన్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, డ్రైన్ కల్వర్ట్ పై తప్పనిసరిగా మ్యాన్ హెహోల్ ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్, విజయపురి కాలని, నవభారత్ నగర్, వికాస్ నగర్, ఎల్ఆర్ కాలనీ, వాసవి నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు, డ్రైన్ల నిర్మాణం అనంతరం డెబ్రిస్ ని తొలగించాలని, సచివాలయాల వారిగా ఎక్కడైనా రోడ్లు ప్యాచ్ వర్క్ చేయాలని గుర్తిస్తే ఎప్పటికప్పుడు చేపట్టాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య చెరువులో రిటెనింగ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ వెంబడి ఔషధ మొక్కలను నాటించాలన్నారు. నవభారత్ నగర్ 2వ లైన్ ని పరిశీలించి, నూతన రోడ్ ని ఎండ్ టు ఎండ్ కు నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, నూతన రోడ్ ఏర్పాటు సమయంలోనే రోడ్, డ్రైన్ల పై ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైన్లని పరిశీలించి, పనుల్లో నాణ్యతాలోపాలు ఉంటే బిల్లులు మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. పారిశుధ్య పనులను క్రమ పద్ధతిలో చేయాలని, ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం డ్రైన్ల శుభ్రం, అవసరమైన ప్రాంతాల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టడం ద్వారా మెరుగైన పారిశుధ్యం సాధ్యమవుతుందన్నారు. పర్యటనలో కార్పొరేటర్ వి.శ్రీరామ్ ప్రసాద్, డిఈఈ రమేష్ బాబు, ఎస్.ఎస్. సోమశేఖర్, ఏఈలు చైతన్య, రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పసిడి వ్యాపారంలో పక్కా దగా..!!

(మొదటి పేజీ తరువాయి)

సక్రమంగా పని చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెరసి కల్తీ ఎక్కువగా ఉండి బంగారం శాతం తక్కువగా ఉన్న నగలు కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలు మోసపోతున్నారు. ఒకప్పుడు కులవృత్తికి పరిమితమైన బంగారం నగల తయారీలో వివిధ వర్గాల వ్యాపారులు రంగప్రవేశం చేశారు. దానికి తోడు జిల్లా కేంద్రాల్లో కార్పోరేట్ సంస్థలు వెలిశాయి. దీంతో కులవృత్తిని నమ్ముకున్న కంసాలీలు కూలీలయ్యారు. బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారుల దుకాణాల్లో రోజువారీ కూలీలుగా పొట్టపోసుకుంటున్నారు. కంసాలీల పనితనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారులు సిండికేట్‌గా మారి, దోపిడీకి పాల్పడుతున్నారు. బంగారం తూకంలో కూడ మోసం జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్కడ బంగారం సొత్తు చోరీ జరిగిన ఉమ్మడి జిల్లాలో కొంతమంది వ్యాపారులనే తీసుకువెళ్లడం జరుగుతోంది. తరచూ భారీ ఎత్తున రికవరీలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో బంగారం వ్యాపారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాపారంలో ఎలాంటి రిజిష్టర్‌లు నిర్వహించడం లేదని తెలుస్తోంది కల్తీ బంగారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన బంగారం 24 క్యారెట్లు ఉండి. 100 శాతం ఫిట్‌నెస్ కలిగి ఉండాలి. బంగారు నగలలో బంగారం శాతం 91.6 నాణ్యత కలిగి ఉండాలి. అలాగే 22 క్యారెట్స్ కలిగి ఉండాలి. ఎందుకంటే బంగారు నగలు తయారు చేసేటప్పుడు అతకడం కోసం అందులో రాగి, వెండిని కలుపుతారు. అయితే ప్రస్తుతం కెడియం అనేలోహాన్నికలుపుతున్నారు. కెడియం కలపడం మూలంగా అతుకు వేసిన చోట తెలుపురాకుండా ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో బంగారు నగల తయారీలో రాగి, వెండి శాతంఅధికంగాఉంటుందని విమర్శలున్నాయి. ఏరోజుకు ఆరోజు బొంబాయి నుంచి వచ్చే బంగారం ధర, ఆర్ణమెంట్ ధర ప్రకారం బంగారం విక్రయాలు జరగాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ బొంబాయి రేటుకంటే తక్కువ రేటుకే బంగారం విక్రయి స్తారు. కారణం కల్తీ ఎక్కువగా ఉంటుందని సమాచారం. ఈ ప్రాంతంలో తయారు చేసిన ఆభరణాలలో 80 శాతానికి మించి బంగారం ఫిట్‌నెస్ ఉండడం లేదని ప్రజలు చెబుతున్నారు. 18 క్యారెట్లు మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బంగారంలో రాగిశాతం ఎక్కువ కలుపుతున్నారు. దాంతో ప్రజలు మోసపోతున్నారు.

**68 శాతమే బంగారం**

ఇటీవల కొంతమంది మహిళలు తమ బంగార వస్తువును కరిగించి మరో వస్తువును తయారు చేయించుకోవడం ఈ ప్రాంతంలో ఆనువాయితీగా మారింది.. ఇందుకోసం కోసం బంగారం కరిగించే వ్యక్తుల వద్దకు వెళుతున్నారు. ముఖ్యంగా బంగారం తయారీ పనుల్లో పేరుగాంచిన కంసాలి మాత్రమే అందులో ఉన్న లోపాలను వెంటనే గుర్తిస్తారు. బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో కొంతమంది మహిళలు పాత బంగారాన్ని కరిగించి కొత్త వస్తువులు తయారు చేయించేందుకు. కంసాలి వద్దకు వెళ్లగా ఆ వస్తువును చూసి కంసాలి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే అందులో 70 శాతంకు మించి బంగారం లేదు. ఆ వస్తువును విజయవాడ హాల్‌మార్క్ సెంటర్‌కు పంపి తనిఖీ చేయించగా 4 గ్రాముల బంగారంలో బంగారం శాతం 68.12రాగా, రాగి శాతం 16.47, వెండి శాతం 15.23 మాత్రమే ఉంది. దీంతో పాత బంగారాన్ని కలిగించిన మహిళలుఆ తీవ్ర మనస్తాపానికి గురైనట్టు తెలిసింది గతంలో ఆ వస్తువును విక్రయించిన వ్యాపారి రసీదు ఇవ్వకపోవడంతో ఆ వ్యాపారిని ప్రశ్నించే అవకాశం లేకుండాపోయింది.

**నగల తయారీలో తరుగు పేరుతో మోసం**

నగల తయారీలో తరుగు పేరుతో ప్రధానంగా మోసం జరుగుతుంది. పాత నగలు తీసుకువెళ్లి వ్యాపారికి ఇచ్చినప్పుడు అందులో 10 నుంచి 20 శాతం తరుగుతీసి 80 శాతం బంగారానికే లెక్క కడుతున్నారు. అలాగే కొత్తగా 10 గ్రాముల బంగారం వస్తువు కొనుగోలు చేసినప్పుడు అందులో నగ తయారీ సమయంలో బంగారం వృథాగా పోతుందని, తరుగు ఉంటుందని, 9 గ్రాములే లెక్కకట్టి ఇస్తున్నారు. ఇది చిన్న చిన్న దుకాణాలు మొదలు, కార్పోరేట్ దుకాణాల వరకు ఇదే పథకం ఉన్నప్పటికీ ఇక్కడే బంగారం తరుగులో మోసం జరుగుతోందని గుర్తించాలి. ప్రధానంగా బంగారు నగలలో బంగారం శాతం తక్కువగా ఉండి, రాగి శాతం ప్రమాణాలకు మించి ఉంటుందనే అనుమానాలు ఉన్నాయి. అయితే తక్షణం నాణ్యత పరీక్షించుకోవడానికి సరైన హాల్‌మార్క్ నిర్ధారిత కేంద్రం లేనందున, బంగారం ప్రమాణం నిర్ణయించలేకపోతున్నారు. కొంతమంది వ్యాపారులు ప్రయివేట్ హాల్‌మార్క్ రసీదులు ఇచ్చినప్పటికీ ఆ హాల్‌మార్క్ సెంటర్లో కూడా వ్యాపారులు చెప్పిన బంగారం శాతం నమోదు చేసి ఇస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. హాల్‌మార్క్ సెంటర్లలో కూడా అక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. కొంతమంది వ్యాపారులు సిండికేట్ మారి బంగారం కొనుగోలు దారులను దగా చేస్తున్నారు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి వంటి పట్టణాల్లో కొంతమందిబడా బంగారం వ్యాపారులు సిండికేట్‌గా మారి వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం పేరుతో అందరూ కలిసి వెళ్తారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన చందంగా ఇక్కడి వ్యాపారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొడుతున్నారు. దాంతో తమ చీకటి వ్యాపారానికి రాచబాట వేసుకుంటున్నారు. ప్రధానంగా ఇతర వృత్తులకు చెందిన వ్యాపారులు ఈ వ్యాపారంలో అడుగుపెట్టి కల్తీమయం చేశారని, కుల వృత్తిపైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వృత్తిదారులు అంటున్నారు. బంగారం వృత్తిదారులు లక్షలు పెట్టుబడి పెట్టే స్థోమతలేక, భారీ భవనాలు, సెట్టింగులు, ప్రచారం, వినియోగదారులకు అప్పులు పెట్టే ఆర్థిక వెసులుబాటులేకపోవడంతో చితికి పోతున్నారు. బడా వ్యాపారుల వద్ద కూలీలుగా మారు తున్నారు. ఈ వ్యాపారంలో కల్తీచేసే కొంతమంది కోటీశ్వర్లు కాగా నమ్మకంగా వ్యాపారం చేసే కొంతమంది వ్యాపారులు దివాలా తీసిన వారు కూడా లేకపోలేదు. కొంతమంది చిరువ్యాపారులు వ్యాపారనమ్మకం పాటించడంతోనే గుంటూరు, తెనాలి వంటి పట్టణాల్లో బంగారం అమ్మకాలకు గిరాకీ ఉందని చెప్పకతప్పదు

**తూకం ఏదైనా.. మోసం అదే తీరు**

గుంటూరుకు చెందిన కొందరు స్థానికంగా ఒక బంగారు దుకాణంలో ఆభరణాలు కొనుగోలు చేశారు. కొనుగోలు సమయంలో సంబంధిత ఆభరణాలలో బంగారు, రాగి శాతాలను దుకాణం వారు సూచించిన విధంగా ధరను చెల్లించారు. దుకాణం వారు చెప్పినట్లు ఆభరణాలలో బంగారు, రాగి శాతం కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని పరీక్ష చేయిస్తే బిల్లులో ఇచ్చిన దానికంటే రాగి శాతం పెరిగి బంగారం తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని నిఘా విభాగం అధికారులకు ఫిర్యాదు చేసి సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా కొనుగోలు దారులు నిత్యం మోసపోతున్న సంఘటనలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాధారణంగా మారాయి. అవగాహన లేకపోవడంతో ఈ మోసాలు బహిర్గతం కావడం లేదు.

**కాటాలను మిల్లీగ్రాముల నుంచి పరీక్షించే యంత్రం**

గుంటూరు నగరంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పట్టణాల్లో బంగారం దుకాణాలు ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక తూనికలు-కొలతలు యంత్రాలు అందుబాటులోకి వచ్చినా కొందరు దుకాణదారులు ఇప్పటికీ మోసం చేస్తూనే ఉన్నారు. బంగారం గ్రాము ధర రూ.5వేలకుపైగా ఉండటంతో వినియోగదారులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. తూకాల్లో మోసాలు తగ్గినా ఆభరణాల తయారీలో వాడే బంగారం నాణ్యత, రాగి శాతం, రాళ్ల బరువు, తరుగు తదితర అంశాల్లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఐటీ ఇంజినీరుకు అనుమానం రావడంతో పరీక్ష చేయించగా రాగి, బంగారం బరువు ఎంత ఉందో కచ్చితంగా తేలింది. ఈమేరకు బిల్లుల్లో పేర్కొన్న వివరాలు సరిపోల్చి మోసం జరిగిందని గుర్తించి ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేసే వారికి అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ నష్టపోతూనే ఉన్నారు. తూకం విషయమై తూనికలు, కొలతలు శాఖ ఆకస్మిక తనిఖీలు, రెగ్యులర్‌గా తూకం యంత్రాలను పరిశీలించడం ద్వారా తూకం మోసాలకు అడ్డుకట్ట పడింది. ఏడాది కాలంలో బంగారం దుకాణాల్లో వివిధ అంశాల్లో లోపాలు గుర్తించి 34 కేసులు నమోదు చేసి రూ.3.48 లక్షలు అపరాధ రుసుం విధించారు. అదేవిధంగా బంగారం దుకాణాల్లో 920 కాటాలను పరిశీలించి సరిచేశారు.

**బిల్లులు లేకుండా విక్రయాలు...**

బంగారం కొనుగోలు చేసే క్రమంలో వినియోగదారులు వారికి సమీపంలోని పట్టణాల్లోని దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. కొందరైతే పన్నులు చెల్లించకుండా కొంత తగ్గుతుందన్న ఉద్దేశంతో స్థానిక దుకాణాల్లో బిల్లులు లేకుండా కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో వ్యాపారులు కొనుగోలు దారులను సులభంగా మోసం చేస్తున్నారు. 22 క్యారెట్ స్వచ్ఛతతో ఉన్న బంగారం ఇస్తున్నామని వ్యాపారులు చెప్పి ఆమేరకు సొమ్ము వసూలు చేస్తున్నారు. అయితే ఇది 18 నుంచి 22 క్యారెట్ల మధ్య స్వచ్ఛత ఉన్నట్లు పలు సందర్భాల్లో తనిఖీ అధికారులు గుర్తించి దుకాణదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. అయితే నగరాలు, పెద్ద పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నా వినుకొండ, మాచర్ల, రేపల్లె, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో తరచూ తనిఖీలు జరగడం లేదు. బంగారు ఆభరణాలు తయారు చేసే క్రమంలో కలుపుతున్న మిశ్రమాలు కూడా బిల్లుల్లో సక్రమంగా నమోదు చేయడం లేదు. బంగారం పరిమాణం ఎక్కువగా చూపి, రాగి, ఇతర మిశ్రమాల పరిమాణం తక్కువగా చూపి వ్యాపారులు ఎక్కువగా మోసం చేస్తున్నారు. ఒక గ్రాము బంగారం తేడా వస్తే వినియోగదారులు రూ.5వేలకుపైగా మోసపోతున్నారు. ఇప్పటికైనా కొనుగోలుదారులు బిల్లులో సూచించిన విధంగా బంగారం, ఇతర మిశ్రమాల బరువు కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని సరిచూసుకుని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూనికలు, కొలతలు శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఒక మిల్లీగ్రాము బరువు కూడా కచ్చితంగా కాటాలు తూచే విధంగా నిబంధన అమలులో ఉంది. ఇది బంగారం దుకాణాల్లో కచ్చితంగా అమలుచేయాలి.

**అప్రమత్తతతోనే అడ్డుకట్ట**

ఒక మిల్లీగ్రాము బరువు కూడా తూచే యంత్రాలను కచ్చితంగా వాడుతున్నారో లేదో పరిశీలించాలి. మనం కొనుగోలు చేసే ఆభరణంలో రాళ్ల బరువు, నికరమైన బంగారం బరువు కచ్చితంగా తెలుసుకోవాలి. రాళ్లకు చెల్లించే సొమ్ము తక్కువగా బంగారం ధర ఎక్కువగా ఉన్నందున రాళ్ల బరువు బంగారంలో కలిపేఅవకాశమున్నందున రెండింటి బరువుకచ్చితంగా తెలుసుకోవాలి. బిల్లులో నమోదు చేసిన బరువు మేరకు ఆభరణం ఉందాలేదా చూసుకోవాలి. మనం కొనుగోలు చేసే బంగారం స్వచ్ఛత 24 క్యారెట్ నుంచి 18 క్యారెట్లలో ఏ నాణ్యత కలిగి ఉందో నిర్దారించుకోవాలి. ఇందుకు యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. తక్కువకు వస్తుందని, మనకు తెలిసినవారే అని జాగ్రత్తలు తీసుకోకుండా బంగారం కొనుగోలు చేయడం మంచిది కాదు.

## వర్గీకరణ సమించేది లేదు : చెన్నయ్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలో రానున్నాయని వారు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటుచేసిన మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ల శాతాన్ని పెంచేందుకు పోరాటం చేయాల్సింది పోగ ఉన్న రిజర్వేషన్లను తగ్గించి క్రిమిలేయర్ రూపాన భవిష్యత్తులో రిజర్వేషన్లను పూర్తిగా నాశనం చేసే పరిస్థితికి తెస్తున్నారని నాయకులు దుయ్యబట్టారు. ఇప్పటివరకు మాల మాదిగలు అన్నదమ్ముల కలిసి ఉన్నారని వీరిలో నిప్పు పెట్టి ఎవరికివారు భర్త శత్రువులుగా మారే ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చేస్తున్నాయని వీటిని ఐక్యంగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అయితే కేవలం ఉన్న రిజర్వేషన్ను తగ్గించి క్రిమిలేయర్ ను తీసుకువస్తే ఎక్కువగా నష్టపోయేది మాలలేనని జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్లో ఒక్కొక్క కులాల ప్రాతిపదిగిన ముందుండగా అందుకు భిన్నంగా వీటిని తీసుకురావడం ద్వారా ప్రజలలో రిజర్వేషన్లలో నష్టపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. స్థానిక ఎన్నికల మొదలుకొని సంస్థ గత ఎన్నికల వరకు ప్రతి ఒక్క విషయంలోనూ మాలలు అనేవిదాల నష్టపోతారని, ప్రస్తుతం ఎవరికీ వారు ముందంజలో ఉంటూ, విజయాలు సాధిస్తున్నారని అయితే ప్రస్తుత పరిస్థితుల్లో క్రిమిలేయర్ తీసుకురావడం ద్వారా, మనకున్న అన్ని హక్కులను రిజర్వేషన్లను మిగతావారు అనుభవించే పరిస్థితులు భవిష్యత్తులో రానున్నాయని తెలిపారు. ముందుగా ఎస్సీ లపై ప్రయోగించిన వస్త్రాన్ని రేపు ఎస్టీలు అనంతరం బీసీలపై ప్రభావం చూపే అవకాశం ఉందని దీనిపై కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వర్గాలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ కులాలలో ఎదుగుబాటిలో ఉన్న మాల మాదిగలను అనగదొక్కెందుకు వర్గీకరణ పేరుతో కుట్ర పన్నుతున్నారని దీనిని మాల మాదిగలు ఐక్యంగా తిప్పి కొట్టాలని సూచించారు. కేవలం ఒక్క మందా కృష్ణ మాదిగ స్వార్థం కోసం అన్నదమ్ముల కలిసిమెలిసి ఉన్న మాల మాదిగలను విడగొట్టే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నాడని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని తోయబెట్టారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకంగా కోర్టులోనే తేల్చుకుంటామని తెలిపిన వారు, భవిష్యత్తు ఎస్సీ ఎస్టీ బీసీలు దేనని ,అందుకు వారవలేని రాజకీయ నాయకులు వీరిపై కత్తి దువ్వుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అనేక దళిత పల్లెలలో మాలలు అంటరానితనం అనుభవిస్తూ, వివక్ష కు గురవుతూనే ఉన్నారనీ, సమాజానికి దూరంగానే ఉన్నారు-కాని మాదిగలు మాత్రం అన్ని రంగాలలో ముందుండి కులవృత్తులతో, చర్మకార సంబంధిత పరిశ్రమలతో, డప్పు కళాకారుల పెన్షన్‌లు, లిడ్ క్యాప్ సంస్థల అండదండలు, బీఫ్ మాంసం అమ్మకాలు, ఎగుమతులు, వంటి వ్యాపార సంబందిత ఆదాయ వనరులు కలిగి ఉంటూ అదిపత్య కులాలతో పోటీ పడుతున్నారనీ, కాని మాలలకు మాత్రం అవేమీ లేవనీ, కూలీ పనులు మాత్రమేనని, ఈ దేశంలో అత్యంత కుల వివక్ష, అంటరానితనం అనుభవించింది కేవలం మాలలు మాత్రమే అన్నారు. కావాలంటే చరిత్రను చూడండి. మాలలకు ఉన్న ఒకే ఒక ఆసరా రిజర్వేషన్లు మాత్రమే. ఇదిలా ఉంటే మాలల మీద ఎందుకు ద్వేషంపెంచుకున్నాడో ఏమో తెలియదు గాని, ముప్పై ఏళ్ల క్రితం మంద కృష్ణ అనే వ్యక్తి వచ్చి ఎమ్మార్పీఎస్ అనే ఒక సంస్థ ను పెట్టి, మాలలు, అందరి దళితుల రిజర్వేషన్లు దోచుకుంటున్నారు. దళితుల ఐక్యత ఎప్పటికైనా ప్రమాదం అని భావించి, ఇదే అదనుగా దళితుల మధ్య చీలిక తీసుకురాడానికి మంద కృష్ణ ని, అన్ని విధాలా ప్రోత్సహించింది అన్నారు. దాంతో రెచ్చిపోయిన మంద కృష్ణ, మాలల మీద దుష్ప్రచారం చేస్తూ,మాలలు వాల్లిళ్లలో ఆస్థలేవో దోచుకెళిపోయినట్టు ఒక పథకం ప్రకారం కుట్ర ను అమలు చేస్తూ, ఆ నాటి మాదిగ విద్యార్థులు, యువకులు, చిన్నపిల్లల మనసులు ప్రభావితం అయ్యేటట్టు మాలలు మన రిజర్వేషన్లుదోచు కుంటున్నారు. మన కంచంలో కూడు లాక్కుని తింటున్నారు, మన నోటికాడ బువ్వ లాక్కు పోతున్నారు అనే అబద్ధాలను వాళ్ల మెదళ్లలో బాగా ఇంజక్ట్ చేసి, ఈ విష భీజాలు ముప్పై ఏళ్ళుగా వాళ్ల మనసుల్లో నాటుకు పోయి ఇప్పుడు పెరిగి పెద్దవిఅయ్యాయి, వాళ్లని ఉన్మాదులుగా మార్చేసాడు అని, మంద కృష్ణ మాల నాయకులు విరుచుకుపడ్డారు. మాలలంటేనే ఒక దోపిడీ దారులుగా, ఒక మోసకారులుగా వాళ్లకు అనిపించేలా మాలలపై ద్వేషం తో ఉన్మాదంతో వాళ్ల మనసులను కలుషితం చేసాడనీ, అయితే గ్రామాలలో మొదలుకొని పట్టణంలోని ఉద్యోగస్తుల వరకు మాల మాదిగలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నారని వారి మధ్య ఉన్న ఈ విష బేధం తారాస్థాయికి చేరి నేడు ఒకరికొకరు కత్తులు దోచుకునే పరిస్థితులు తెచ్చారని దుయ్యబట్టారు. కేవలం ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మాలలు మాకు మేనమామలు అని ఏదో సందర్భాన్ని బట్టి అన్న కారణంగా కూటమి సభ్యులందరూ కేవలం మాలలను దోషులుగా చిత్రీకరించడం సబబు కాదని రానున్న ఎన్నికలలో పరిస్థితులు దుర్భరంగా ఉంటాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో అత్యధికంగా మొదటి స్థానంలో ఉన్న మాలలను దూరం తీసుకుంటే ఏ ప్రభుత్వానికైనా భవిష్యత్తు అందాకారమేనని తెలిపారు. చిత్తూరు నుండి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాల వరకు అత్యధిక సంఖ్యలో లక్షలాదిగా గుంటూరు మాలల మహాగర్జనకు తరలివచ్చారని అడుగడుగునా ఆంక్షలు వేయించినప్పటికీ కాళ్ల నడకన వచ్చినవారు అనేక మంది ఉన్నారని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి జేడీసీఎల్ మాల మహానాడు జిల్లా రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దయాసాగర్, మాజీ మంత్రి గొల్లపూడి సూర్యారావు, మాజీ మంత్రి ఉప్పులేటి కల్పన, రాజేష్ మల్లేశ్వరి, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పండు అశోక్ బాబు, మాల కుల సంఘాలకు సంబంధించిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గాల స్థాయి నాయకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మాల లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీరుకొండలో ఎస్ఆర్ఎం ఉచిత ట్యూషన్ సెంటర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**
ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నీరుకొండ గ్రామంలో ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభమైంది. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, గుంటూరు అపెక్స్ సొల్యూషన్స్ ఈడీ నరేంద్రకుమార్లు సంయుక్తంగా సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైస్ ఛాన్సలర్ మనోజ్కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటుకు చెన్నైకు చెందిన పుతియ తలై మురై ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ట్యూషన్ సెంటర్ నిర్వహణ, విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని యూనివర్సిటీ తరపున అందిస్తామని పేర్కొన్నారు. గుంటూరుకు చెందిన అపెక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేద పిల్లలు విద్యా పరంగా అభివృద్ధి చెందడానికి ఈ తరహా ట్యూషన్



సెంటర్లు ఉపయోగపడతాయన్నారు. ఈ సభలో యూనివర్సిటీ క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, వర్సిటీ పబ్లిక్ రిలేషన్స్ డిప్యూటీ మేనేజర్ వేణుగోపాలు ప్రసంగించారు. ట్యూషన్ సెంటర్ టీచర్ బేతాళ పుణ్యవాణి అతిథులకు పుష్పగుచ్చాలను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల ఇతరత్రా సామాగ్రిని అందజేశారు.

# సుస్థిరాభివృద్ధిసాధనలో భాగస్వాములు కావాలి

## - ఎంపీడీవో శ్రీనివాసరావు



**మాచవరం, మేజర్ న్యూస్:**
సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీనివాస రావు కోరారు. సోమవారం మాచ వరం ఎంపీడీవో కార్యాల యంలో సుస్థిరాభివృద్ధిపై శిక్షణా తరగతులను ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 2025 టి2026 సంవత్సరానికి గాను గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తామన్నారు ఈ శిక్షణ తరగతులు 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతాయన్నారు 16,17 తేదీల్లో మండలంలోని చెన్నె పాలెం గంగిరెడ్డిపాలెం మాచవరం పిన్నెల్లి తురకపాలెం వేమవరం గ్రామాల వారికి నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివ యాదవ్ సూపరెంట్ ప్రసాద్ పిఆర్ఏఇ వెంగళరావు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో17 నుండి 28 వరకు ఆధార్ క్యాంపులు

**మాచవరం, మేజర్ న్యూస్:**
మాచవరం మండలంలో డిసెంబర్ మూడోవారం నేటి నుండి 20వ తారీకు వరకు మాచవరం గ్రామ సచివాలయం నందు ఈనెల 17 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, మొర్జంపాడు 1 గ్రామ సచివాలయం నందు 17 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, 18న మాచవరం గ్రామ సచివా లయం నందు, మొర్జం పాడు 1 గ్రామ సచివా లయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ క్యాంపు, 19న పిన్నెల్లి 2 గ్రామ సచివాలయం నందు ఆకు రాజు పల్లి గ్రామ సచివాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, 20న పిన్నెల్లి 2 గ్రామ సచివాలయం నందు పిల్లోట్ల గ్రామ సచివాల యం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఒక ఐదు గంటల వరకు హాజరు క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస రావు అన్నారు. డిసెంబర్ నాలుగో వారం 26న తురకపాలెం గ్రామ సచివాలయం, మల్లవోలు గ్రామ సచివాలయం నందు , 27న చెన్నై పాలెం గ్రామ సచివాలయం నందు, కొత్త గణేష్ పాడు గ్రామ సచివాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, 28న గ్రామ సచివాలయం వేమవరం, శ్రీ రుక్మిపురం గ్రామ సచివాలయం నందు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ఆధార్ క్యాంపు ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.





# మై హోమ్ సిమెంట్స్‌కి భూములిచ్చి చాలా నష్టపోయాం

**మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి**
**ఉద్యోగాలు వస్తాయి అన్న ఆశతో తక్కువ ధరకే భూములు ఇచ్చాం**
**మోసపూరిత హామీలు ఇచ్చి మా బతుకులు నాశనం చేశారు**
**సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించిన గ్రామాలపాడు రైతులు**



పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో మాట్లాడుతున్న మై హోమ్ సిమెంట్స్ బాధితులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:**
దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో 18 సంవత్సరాల క్రితం మీ గ్రామంలో ఫ్యాక్టరీ కడతాము భూములు ఇచ్చిన ప్రతి రైతు కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని అంతేకాకుండా మీ గ్రామానికి హాస్పటల్ మీ పిల్లలు చదువుకోవడానికి పాఠశాల మీ గ్రామానికి కావాల్సిన సిమెంట్ రోడ్లు ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి మై హోమ్ సిమెంట్ యాజమాన్యం అతి తక్కువ ధరకే భూములు మా దగ్గర కొనుగోలు చేసిందని దీనివల్ల మేము రోడ్డును పడ్డామని గ్రామాలపాడు రైతులు సోమవారం నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తరాలు మారుతున్నాయి కానీ మా తలరాతలు మారటం లేదు ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో అది తక్కువ ధరకే భూములు మై హోమ్ సిమెంట్స్కు ఇచ్చామని వారికి భూములు ఇచ్చి మేము కూలీలుగా మారిపోయామని అన్నారు. మాకు డబ్బులు అవసరమై మేం పొలాలు అమ్ముకోలేదని ఏదో పిల్లల భవిష్యత్తు బాగుంటుంది కదా అన్న ఉద్దేశంతో పోలాలు ఇచ్చామని కానీ ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాడు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పనులు లేక చుట్టుపక్కల గ్రామాలకు పనుల కోసం వెళ్లవలసి వస్తుందని ఆటోలో కూలి పనులకు అంత దూరం వెళ్లడం వల్ల కొన్ని కొన్ని సార్లు యాక్సిడెంట్లు జరిగి కొంతమంది వికలాంగులుగా మారిపోయారని అన్నారు. దాదాపు 1500 ఎకరాల భూములు మై హౌస్ కింద ఉన్నాయని అవి అన్ని బీడు భూములుగా మారి అడవులు సైతం తలపిస్తున్నాయని దానివల్ల మిగిలి ఉన్న భూములు కూడా వ్యవసాయం చేసుకుందామంటే అడవి పందులు, దుప్పిలు పాములు తిరుగుతూ పంటను నాశనం చేస్తున్నాయని ఈ విషయమై కలెక్టర్ అరుణ్ బాబుకు విన్నవించుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోళ్ళ కోటేశ్వరరావు, పోలే సుధీర్, జంగా వీర సైదులు, ఎర్రం శెట్టి వీరమ్మ, బత్తుల అచ్చమ్మ, జానీ, మేదరదానియేలు, సంకురాత్రి కోటేశ్వరరావు, నల్ల మేకల లక్ష్మీనారాయణ, పళ్ళపాటి మంగయ్య తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా బ్రోచర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి,మేజర్ న్యూస్:**
గత ఎన్నికల ప్రచారంలో కలసిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానని హామీకి అనుగుణంగా ప్రభుత్వం వచ్చిన 6 నెలలోనే రెండవ సారి కంపెనీలతో చర్చించి



వారిని మన నియోజక వర్గానికి తీసుకొని రావడం జరుగుతుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ నెల 22వ తేది ఆదివారం ఉదయం 9 గంటలకు సత్తెనపల్లిలోని విద్యా కేంద్రం డిగ్రీ కాలేజ్‌లో మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేటి నుంచి ఫైన్ ఆర్ట్స్ లో సోలో ఎగ్జిబిషన్



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 17న సోలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు విభాగం అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ బి .శేఖర్ బాబు తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నాలుగవ సంవత్సరం విద్యార్థి కలివరపు రాముచే నిర్వహించబడే ఈ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ పోస్టర్ ను సోమవారం ఇంచార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు ఆవిష్కరించారు. మూడు రోజులపాటు విశ్వవిద్యాలయంలోని డైక్మన్ ఆడిటోరియంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ కోర్స్ ప్రారంభించిన తరువాత జరిగే మొదటి సోలో ఎగ్జిబిషన్ ఇదే కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాసరావు, పి. దేవకాంత్, బి.జాన్ రత్నబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11 నియోజకవర్గాలలోనివైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలి

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్.**
ప్రజాస్వామ్యయుతంగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టకుండా, నియో జకవర్గ సమస్యలు ప్రస్తావించకుండా, గౌరవ వేతం పేరుతో ప్రజాధనం తీసుకుం టున్న వైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావి స్తారని, ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే వీధి నాటకాలు ఆడుతూ ప్రజ లను మభ్యపెడుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని బాలాజి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత లేదు. స్వయం కృతాపరాధం వైసీపీని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే, ఆ హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతా అనడం వైసీపీ అధినేత జగన్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శమని బాలాజి అన్నారు. పేదల ముసుగే సుకున్న పెత్తందారీ జగన్‌ను ప్రజలే తరిమికొట్టారని వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసీపీకి ప్రజలు ఇస్తే దాన్ని తృణీకరించటం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాల యమని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశాన్ని చేజేతులాజార విడుచు కుంటు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు, సమస్య లను పరిష్కరించేందుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, ప్రజల తరపున నిలబడని వారికి అసలు ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత కూడా లేదన్నారు.

# సిపియం జిల్లా కార్యదర్శి నూతన కార్యదర్శిగా ఎన్నికైన వై.నేతాజి

### కార్మిక, ఉద్యోగ, రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిపియం 25వ జిల్లా మహాసభ పిలుపు.

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
గుంటూరులో ఈ నెల 14,15 తేదీలలో జరిగిన సిపియం 25వ జిల్లా మహాసభలో కార్మిక వర్గం, ఉద్యోగులు, రైతాంగం, ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం అయ్యే వరకు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని తీర్మానించినట్లు సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి తెలిపారు. సోమవారం 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో మహాసభలో చేసిన తీర్మానాలను జిల్లా నాయకత్వం వివరించారు. ఈ మహాసభలో నూతన జిల్లా కార్యదర్శిగా వై.నేతాజిని, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పాశం రామారావు, ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, ఎమ్.రవి, బూరగ వెంకటేశ్వర్లు, మరో 14 మంది కమిటీ సభ్యులుగా మొత్తం 21 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వై.నేతాజి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తీర్మానాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రజానీకం ప్రధానంగా ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు సమస్యలను ఎదుర్కోంటున్నారని, ఇప్పటికే ఇళ్ళు వేసుకుని నివాసముంటున్న వారందరికీ ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, ఇళ్ళు లేని పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి, ఇళు ్ళ నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహాయం చేయాలన్నారు. గుంటూరు, మంగళగిరి%-% తాడేపల్లి కార్పోరేషన్, తెనాలి, పొన్నూరు పట్టణాలలో మంచినీరు, రోడ్లు, మురుగుకాల్వలు, గుంటూరులో భూగర్భ డ్రైనేజి సమస్యలు పరిష్కారం చేయాలని, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులను, గ్రాంట్ రూపంలో కేంద్రం ప్రభుత్వం నుండి రాబట్టాలని, రాజధాని పరిధిలో పేదలందరికీ సామాజిక పెన్షన్ ఇవ్వాలని కోరారు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్‌లు అభివృద్ధి చేసి మౌళిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించామన్నారు.

కార్మిక వర్గానికి కనీసవేతనాలు, బోనస్, గ్రాట్యూటీ, డివిడెంట్ ఫండ్, ఇ.ఎస్.ఐ. తదితర కార్మిక చట్టాలు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, స్కీమ్ వర్కర్స్‌కు రిటైర్‌మెంట్ వయస్సు పెంపు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈ లోగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్స్‌కు పి.ఆర్.సి, డి.ఏ బకాయిలు చెల్లించాలని, నూతన



పి.ఆర్.సి ఏర్పాటు చేయాలని తీర్మానించామన్నారు.

రైతాంగం పండిరచిన ధాన్యం మొత్తం మద్దతు ధరలకు సేకరణ చేయాలని వెంటనే బిల్లులు ఇవ్వాలని, కౌలు దారులకు చట్టాన్ని సవరించి ఋణాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని, వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేసి పనులు కల్పించాలని తీర్మానించారు. గుంటూరు ఛానల్ కొనసాగింపు, నల్లమడ వాగు రిపేర్లు, పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ పనులు పూర్తి తదితర ఇరిగేషన్ సమస్యల పరిష్కారం చేయాలని తీర్మానించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, దళితులు, మైనార్టీ, మహిళ, వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని, అధిక ధరలు అరికట్టాలని, తాడేపల్లి, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని పలు తీర్మానాలను గుంటూరు జిల్లా 25వ మహాసభ ఆమోదించడం జరిగిందన్నారు. తక్షణమే ప్రజలపై పెనుభారంగా మారనున్న విద్యుత్ సర్దుబాటు ఛార్జీల బాదుడుకు వ్యతిరేకంగా గ్రామాలు, వార్డులలో నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

### జిల్లా మహాసభలో ఆమోదించిన తీర్మానాలు..

1) గుంటూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై తీర్మానం. 2) దళితుల సమస్యలపై 3) అర్హులందరికి ఇళ్లస్థలాలు, ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలి - ప్రభుత్వమే ఇళ్ళ నిర్మాణం చేపట్టాలి. 4) కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలి. 5) జిల్లా వ్యాపితంగా అస్తవ్యస్తంగా వున్న రోడ్లు- డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. 6) అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించాలి- చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వం రాజధాని ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి. 7) ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు జరపాలి. 8) పంటసాగుదారుల చట్టం 2019ని సవరించాలి. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి ఆదుకోవాలి. 9) గుంటూరు చానల్ ని పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి. నల్లమడ ఆదునీకరణకు నిధులు మంజూరు చేయాలి. 10) జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని కాపాడుకుందాం. సం.రానికి 200 రోజులు పనిది నాలు, రోజుకు 600రూ.ల వేతనం ఇవ్వాలి. పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలి. 11) విద్యారంగ సమస్యలపై 12) నిరుద్యోగ సమస్యపై 13) ఉపాధ్యాయ' విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. 14) ఎన్నికల సందర్భంగా మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. 15) మహిళలపై హింసను అరికట్టాలి. 16) రైతాంగ సమస్యలు పరిష్కరించాలి. 17) అధిక ధరలను అరికట్టాలి. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, నగర కార్యదర్శి కె. నళీనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రపతి మంగళగిరికి రాక

**ఎయిమ్స్ 1వ స్నాతకోత్సవం కు హాజరుకానున్న ద్రౌపతి ముర్ము**

**విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధుబానందకర్**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి అఖిల భారత వైద్య విజాన సంస్థ ( ఎయిమ్స్) 1వ స్నాతకోత్సవం మంగళవారం మధ్యాహ్నం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హాజరుకానున్నారని మంగళగిరి ఎయిమ్స డైరెక్టర్ డాక్టర్ మధుబానందకర్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎయిమ్స్ ఐపిడి సెమినార్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుబానందకర్ మాట్లాడుతూ రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాపరావు జాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూ నికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొంటారని ఎయిమ్స్ డైరెక్టర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఎయిమ్స్ ఆడిటోరియం ప్రాంగణంలో 12 గంటల నుండి 1.30 గంటల వరకు స్నాతకోత్సవ కార్యక్రమం కొనసాగుతుంద న్నారు. భారత రాష్ట్రపతి విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేయటంతో పాటు, స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారని తెలిపారు మంగళగిరి ఎయిమ్స్ 49 మంది విద్యార్థిని, విద్యార్థులు, నలుగురు పోస్ట్ పోస్ట్ డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయటం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో ఎయిమ్స్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ కొల్లు వంశీకృష్ణారెడ్డి, మీడియా సెల్ ప్రతినిధి డాక్టర్ పికె శంకరన్ పాల్గొన్నారు.

## కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్ విజేతకు చీఫ్ విప్ జీవీ అభినందనలు



**వినుకొండ, మేజర్ న్యూస్**

కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024లో స్వర్ణం, కాంస్య పతకాలు సాధించి సత్తాచాటిన తెలుగు కుర్రాడు రామినేని రోహన్ ని అభినందించారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, పల్నాడు ప్రాంతానికి, వినుకొండకు మరింత మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన కామన్వెల్త్ కరాటే ఛాంపియన్ షిప్-2024లో భారత్ కు ప్రాతినిధ్యం వహించిన రోహన్ స్వర్ణ, కాంస్య పతకాలు సాధించాడు. ఈ నేపథ్యంలోనే సోమవారం వినుకొండలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, పెదకంచర్ల గ్రామస్థులు, కుటుంబసభ్యులతో చీఫ్ విప్ జీవీని కలిసిన రోహన్ తాను సాధించిన పతకాలు ఆయనకు చూపించారు. రోహన్‌ను శాలువతో సత్కరించి ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని వెన్నుతట్టి ప్రోత్సహించారు. గత నెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు దక్షిణాఫ్రికాలోని దర్బన్ వేదికగా జరిగిన 11వ కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఈ ఘనత సాధించాడు రోహన్. 63 కిలోల విభాగంలో అతడు స్వర్ణం గెలిచి విశ్వవేదికపై త్రివర్ణ పతాకను రెపరెపలాడించాడు. ఎలైట్ విభాగంలో స్వర్ణంతో పాటు క్లబ్స్ విభాగంలో కాంస్యం అందుకున్నాడు. అంతకు ముందు జాతీయ, జోనల్ స్థాయిలో పలు పతకాలు గెలుచుకుని కరాటేలో ప్రతిభ చూపాడు రోహన్. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ప్రతిభావంతులపై క్రీడాకారులకు రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్ ఉండబోతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల తీసుకుని వచ్చిన నూతన క్రీడా విధానంతో ఇలాంటి వర్ధమాన, గ్రామీణ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఒకవైపు క్రీడా మౌలిక వసతుల పెంపు, మరోవైపు వివి ధ పోటీల్లో గెలిచిన విజేతలకు ప్రోత్సాహం ద్వారా క్రీడారంగానికి ఊతం ఇవ్వాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలిపారు.

## క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శాసన కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సోమవారం మండలంలోని దూళిపాళ్ళ లయోలా ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్లో ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలబాలికల రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.క్రీడల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా పనిచేస్తున్నారని చెప్పారు.క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ను రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచడం క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. క్రీడల్లో రాణించే క్రీడాకారులకు రాత పరీక్షల్లోనూ రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని బేస్ బాల్ క్రీడాకారులందరూ సాను కూల దృక్పథంతో పోటీల్లో రాణించారు అన్నారు. నిర్వాహకులను అభినందించారు విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులను సత్కరించారు.



**అచ్చంపేటలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలో ధనుర్మాస పూజలు కనులపండువుగా మొదలయినాయి. వచ్చే నెల 14 వరకు ఉండే పుణ్య ధనుర్మాసం అంతా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించుకుంటామన్నారు.**

- క్రోసూరు, మేజర్ న్యూస్

## సంచార ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ పొంగూరు నారాయణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మాదాల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నీరుకొండ గ్రామంలో ఏర్పాటుచేసిన సంచార వైద్య ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాదాల శ్రీనివాసరావు అధ్యక్షతవహించి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం అందని మారుమూల గ్రామాలలోని పేద ప్రజలకు వైద్యం అందించే ఉద్దేశంతో ఈ సంచార ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కాటూరి వైద్యశాల సకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు దనేకుల రామారావు, మాదాల రాజేంద్ర, కాటూరి సుబ్బారావు సీనియర్ టిడిపి నాయకులు బెల్లంకొండ నరసింహారావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, కాటూరి మెడికల్ కాలేజ్ అధినేత సుబ్బారావు, ఏపీరాన్ ఎండి మాదాల అనిత, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం..108లో ప్రసవం

**హైరిస్క్ అని.. గుంటూరు కు రిఫర్ చేసిన ఏరియా వైద్యులు. సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బంది.**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

ఉన్నతమైన వైద్య విద్య, వేలల్లో జీతం, కావాల్సినంత అనుభం,పక్కా భవనాలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు... "అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని " అన్న చందంగా.. ఏరియా వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యం కాన్పుకు వచ్చేవారికి శిక్షగా మారుతున్న వైనమిది. ప్రసవం కోసం వచ్చిన వారినిచిన్న చిన్న కారణాలతో వైద్యులు హై రిస్క్ అంటూ బాధ్యతలను తప్పించుకొని గుంటూరు సమగ్ర వైద్యశాలకు గర్భిణీలను తరలిస్తున్నారు. సోమవారం ఇలానే హైరిస్ కంటూ గర్భిణీ ని గుంటూరు కు 108లో తరలిస్తుండగా వాహన సిబ్బంది సదరు గర్భిణీకి సుఖ ప్రసవం చేసిన సంఘటన ఇది.

గర్భిణీ బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలో సంచార జీవనం సాగించే కుటుంబానికి చెందిన చదవల అలివేలు అనే గర్భిణీ కి నొప్పులు రావడంతో వారు 108కి కాల్ చేసి అంబులెన్స్ లో సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ కి చేరుకున్నారు. వచ్చిన పది పదిహేను నిమిషాల్లో ఏరియా హాస్పిటల్ నుండి 108 కాల్ చేసి ఇది హైరిస్ కి కేసు కాబట్టి దీనిని మేము గుంటూరు జి జి హెచ్ కి రిఫర్ చేస్తున్నామని డ్యూటీ వైద్యులు వివరించారు. నిమిషాల వ్యవధిలోనే 108 సిబ్బంది అక్కడికి చేరుకొని కేసు విషయాలను అడుగగా ఇది హైరిస్కు ప్రెగ్నెన్సీ కేస్ ఇది ఇక్కడ డెలివరీ చేయటం కష్టం కాబట్టి మేము గుంటూరు జి హెచ్ కి రిఫర్ చేస్తున్నామని వారికి తెలపడం జరిగింది. వెంటనే 108 సిబ్బంది ఆ గర్భిణిని 108 అంబులెన్స్ లోకి ఎక్కించుకొని షుమారు పది కిలోమీటర్ల దూరంలో వెళ్లే లోపు ఆ యువతికి కాన్పు నొప్పులు అధికమయ్యాయి. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సిహెచ్ సాగర్ బాబు, పైలెట్ ఎస్ కిరణ్ కుమార్ అంబులెన్స్ ను రోడ్డు ప్రక్కగా ఆపి ఆ యువతికి కాన్పు చేశారు.అలివేలు మగ బిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం 108 సిబ్బంది వారిని జిజిహెచ్ లో జాయిన్ చేశారని గర్భిణీ తాలూకు బంధువులు తెలిపారు.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలియపరిచారు. డెలివరీ అయిన యువతకి ఇది మూడో కాన్పు అని తెలిసింది.సుఖ ప్రశవం జరిగే అవకాశం ఉన్న వైద్యం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించాలని బంధువులు ఆరోపిస్తున్నారు. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో తరచూ అత్యధిక సంఖ్యలో కాన్పు కేసులను ఎమర్జెన్సీ లేకపోయినా ,హైరిస్కు లేకపోయినా ,డాక్టర్ లు, సిబ్బంది సరిపడా లేరనే కారణాలతో ప్రసవం చేయాల్సిన బాధ్యతల నుంచి తప్పించుకొని గుంటూరు రిఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు ఏరియా వైద్యశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రసవానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు..

# అమృత్, జల్‌జీవన్ ద్వారా ఇంటింటికీ మంచినీరు : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్**

అమృత్, జల్‌జీవన్ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించే బృహత్ కార్యాన్ని త్వరలోనే నెరవేర్చబోతున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. జగన్ రూ.10.50 లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టిపోయినా ఆ వడ్డీలు, వాయిదాలు కడుతూనే సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. సీఎం అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రౌడీయిజం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలపై ఉక్కుపాదం మోపడమే అందుకు నిదర్శనం అన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ భరోసా కల్పించారు. వాటిపై పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ ప్రజాదర్బార్‌కు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం వైకాపా అయిదేళ్ల పాలన అరాచకాలపైనే ఉండడం జగన్ మాఫియారాజ్‌కు ఉదాహరణగా చెప్పారు. ప్రజా సమస్యలు, భూకబ్జాల కేసులు, భూదురాక్రమణలు, సహా కోకొల్లలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వినుకొండలోనూ అధికారుల్నే బెదిరించి మాఫియా నడిపారని, తమ స్థలాలు లాక్కున్నారని వాపోతున్నారని అన్నారు. ఇదే సమయంలో అధికారులంతా గంజాయి, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని భావితరాలకు అందించాలన్నదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. విజన్-2047 నాటికి ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త, ఇంటికో ఉద్యోగం, తలసరి ఆదాయం రూ.30 లక్షల కు పెంచడం, ఆరోగ్యాంధ్రప్రదేశ్‌అన్నీ సాకారం అవుతాయన్నారు. ఇందుకు విరుద్ధంగా జగన్ సొంత ఆస్తులు పెంచుకున్నారు గానీ ఎప్పుడైనా ఇలా ప్రజా దర్బార్‌లు పెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించారా అని ప్రశ్నించారు. 2014-19లో వచ్చిన వాటి టిడ్కో ఇళ్లల్లో జగన్ 2 లక్షల ఇళ్లు రద్దు చేశారని, లక్షలాది ఇళ్లు పూర్తి చేయకుండా వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆ టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వినుకొండ పట్టణం భవిష్యత్‌లో 20 లక్షల జనాభా స్థాయికి చేరనుందని, అదే స్థాయిలో మౌలిక వసతులు పెంచుతామన్నారు. బస్ షెల్టర్ల నిర్మాణం చేపడుతున్నామని, శివశక్తి ఫౌండేషన్, పురపాలక సంఘం సౌజన్యంతో 4 చోట్ల బస్ షెల్టర్లు నిర్మిస్తామని, ప్రజా మరుగుదొడ్లను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. 2మురుగు నీటి శుద్ధి కేంద్రాలను మంజూరు చేయించామని, మురుగునీరు వాగుల్లో, తాగునీటిలో కలిసి కలుషితం కాకుండా శుద్ధి చేస్తామన్నారు. అమృత్ పథకం కింద ఇంటింటికీ మంచినీటిని అందించేలా శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు, ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వం ద్వారా భూసేకరణ చేసి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. గత తెదేపా హయాంలో వినుకొండ అర్బన్ హౌసింగ్ పథకం కింద 4,020 ఇళ్లు తీసుకొస్తే వాటిలో 2 వేలకుపైగా ఇళ్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వాటిని మళ్లీ తీసుకొచ్చి పేదలకు నిర్మించి ఇస్తామన్నారు. ఎన్నెస్పీ మైదానాన్ని కూడా అభివృద్ధి చేస్తామని, కొండ మీద గుడి అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.2 కోట్లు ఇచ్చారని, తితిదే కల్యాణ మండపానికి రూ.3 కోట్లు, షాదీఖానాకు రూ.3.50 కోట్లు మంజూరు చేశారన్నారు. వాటికి మాస్టర్ ప్రణాళిక సిద్ధం కావడానికి 2 నెలల సమయం పడుతుందన్నారు.





## గోకనకొండ నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**వినుకొండ, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సహకారంతో మరియు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో మండలంలోని గోకనకొండ గ్రామానికి నీటి సంఘం ఎన్నికల్లో జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి వల్లెం వెంకటేశ్వర్లును కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నక్క రమణరావు, బిజెపి లీగల్ సెల్ ముంద్రు చంద్రమోహన్ రావు, జనసేన నూజండ్ల మండల ఉపాధ్యక్షుడు రాజబాబు మరియు తుమ్మ అనిల్, యాదాల వెంకటేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్లకు వస్త్రాలు బహుకరణ.

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**



గణపవరం అంబేద్కర్ నగర్ లో సోమ వారం కొప్పుల ఒబయ్య గృహం వద్ద దారా అహరోను పాస్టర్ ఆధ్వర్యంలో సెమిక్రిస్మస్ కార్యక్రమం జరిగింది. పాస్టర్ల ఫెలోషిప్ నాయకులు ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. ఇందులో భాగంగా ఓబయ్య కుమారుడు ప్రసాద్ నూతన వస్త్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న పాస్టర్లందరికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు తూబాటి రామారావు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దారా కొండయ్య తో పాటు దాదాపు వంద మంది పాస్టర్లు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదవర్గాల అభివృద్ధి

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**



విద్య ద్వారానే పేద వర్గాల అభివృద్ధి సాధ్యమని, పోటీ ప్రపంచాన్ని తగినట్లుగా విజ్ఞానవంతంగా ఎదగాల్సిన అవసరం ఉందని కార్డ్ సంస్థ ప్రతినిధి ఎన్.పూర్ణకంటి ప్రజ్ఞాచారి అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బాలబాట అభివృద్ధి కార్యకర్తల సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడినారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఏరియా కోఆర్డినేటర్ మన్నెం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్డ్స్ సంస్థ పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జి సుబ్బారావు మాట్లాడుతూ విద్యకు దూరమైన పిల్లలను బాలబాటల ద్వారా విద్యనందించి వాళ్లను గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం 10 రకాల కూరగాయ విత్తనాలను బాలబాట విద్యార్థుల తల్లిదండ్రులకు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబలి సతీష్ మాట్లాడుతూ పేదల విద్యాభివృద్ధికి కార్డ్ సమస్త ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం బాలబాట కార్యకర్తలకు సమదిస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో 30 మంది డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ పాల్గొనడం జరిగింది.

## శరవేగంగా టీడీపీ సభ్యత్వ నమోదు

**క్రోసూరు, మేజర్ న్యూస్**

నియోజకవర్గ ఎమ్ఎల్ ఏ భాష్యం ప్రవీణ్ ఆదేశాలమేరకు క్రోసూరు మండ లం లోని పలు గ్రామాలలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలో క్రోసూరు ఎస్సీ కాలనీలోని పలువురు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. టీడీపీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమంలను పార్టీ నాయకులు దుద్దుల యోహోను, కొడవటి కిషోర్ తదితరులు వివరించారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి గతంలో లేని విధంగా రాష్ట్ర ప్రజలు టీడీపీ పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని టీడీపీ నాయకులు తెలిపారు.



## సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ

**రాజా రాజకీయ పరిణామాలపై చర్చ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం భేటీ అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు. పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. ఏ శాఖను కేటాయించాలన్న దానిపై చర్చించినట్లు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకార తేదీపైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది. నామినేటెడ్ పదవుల తుదిజాబితా, ఇతర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. ప్రమాణ స్వీకారం తర్వాత నాగబాబును ఎమ్మెల్సీగా ఎన్నుకొనే అవకాశముంది. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## భక్తి శ్రద్ధలతో పరమేశ్వరుడికి పూజలు






**క్రోసూరు, మేజర్ న్యూస్ :** త్రిమూర్తులులోని పరమేశ్వరుడు జన్మదినమును పురస్కరించుకొని మండలంలోని బయ్యవరం గ్రామంలోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని అయ్యప్ప, భవాని, శివ దీక్షాపరులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గ్రామ శివారున ఉన్న ఎద్దువాగు నీటితో జలబిందెలు ప్రదర్శన చేసి సదరు జలంలతో లింగాకారుడికి అభిషేకం జరిపారు. అనంతరం అన్నభిషేకం నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలుతో భక్తులు భక్తి పారవశ్యం పొందారు. ఆలయ అర్చకుడు కొడవటికంటి శంకర్ శర్మ సదరు భక్తులుకు స్వామివారి తీర్థ ప్రసాదంలు అందజేశారు.

## కనీసం గుంటను బుడ్చచండి మహాప్రభో

**బిజెపి జిల్లా నాయకులు గురు స్వామి**



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆరో వార్డులో త్రవ్విన పైపులైను గుంటను డిసెంబర్ 15 వరకు పూడ్చలేదు. దీని కారణంగా అనేకమంది ప్రజలు, వాహన చోదకులు ఇబ్బంది గురవుతున్నారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ ఈ విషయం మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అవార్డు ప్రజలు కోరుకుంటున్నారు. లేనిచో ఇంకా అనేక ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## నేటి నుండి ఎల్ ఎస్ డిజి మూడో బ్యాచ్ శిక్షణ కార్యక్రమం

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ మూడో బ్యాచ్ శిక్షణా కార్యక్రమం నేటి నుంచి రెండు రోజులపాటు జరగనుందని ఎంపీడీవో బి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జరిగే ఈ శిక్షణా కార్యక్రమానికి విద్యుత్ సహాయకులు, సర్వేయర్ సహాయకులు, పశు సంవర్ధక సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, మహిళా పోలీస్ లు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. శిక్షణకు వస్తు ఆధార్ కార్డ్, ఆధార్ కి లింక్ ఐన మొబైల్ నెంబర్ ఉన్న ఫోన్ లను తప్పనిసరిగా తీసుకుని రావాలాన్నారు. గత రెండు విడతల్లో జరిగిన శిక్షణ కార్యక్రమంలో హాజరు కాని పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశాలకు హాజరుకావాలన్నారు..

# ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

**నగర కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి**

**గుంటూరు, మేజర్ న్యూస్**



గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలు రీ ఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తెలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 47 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 19, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ 3, ఉపా సెల్ విభాగంకి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎంఒహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, సిటి ప్లానర్ రాంబాబు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

## దుండగుల నుండి రూ.1.05 లక్షలు స్వాధీనం

**వెల్దుర్తి ఎస్సై సమంధర్ వలి**

**వెల్దుర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, కండ్లకుంట గ్రామంలోని గంగా భవాని అమ్మవారి ఆలయంలో దుండగులు హుండీని ధ్వంసం చేసి రూ.1, 05,000/- చోరీ చేశారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై షేక్. సమందర్ వలి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ది16.12.2024 సాయంత్రం 5 : 00 లకు, వెల్దుర్తి మండలం, కండ్లకుంట గ్రామ శివారులో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం వారి వద్ద నుండి దొంగలించబడిన 1,05,000/-ల నగదును, పలువురు మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సమంధర్ వలి దుండగుల వివరాలను తెలియజేశారు. మారబోయిన చంద్రయ్య (59) తండ్రి కోటయ్య, కేశిరెడ్డి సాయికృష్ణా రెడ్డి(67) తండ్రి గురువా రెడ్డి, బొడ్డపాటి మార్కొండా రెడ్డి(40) తండ్రి లక్ష్మారెడ్డి. ముగ్గురు నిందితులు కండ్లకుంట గ్రామానికి చెందిన వారే అవ్వడం గమనార్హం.



## వర్చువల్ విచారణ, డిజిటల్ సౌలభ్యంపై వ్యాస రచన పోటీలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** వినియోగదారుల దినమును పురస్కరించుకొని ది.24-12-2024న గుంటూరు జిల్లా నందలి అన్ని యాజమాన్యముల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం అను అంశముపై వక్తృత్వ, వ్యాస రచన పోటీలు (తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషలందు) ది.21-12-2024 ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పాతబస్టాండ్, గుంటూరు నందు నిర్వహించబడునని, విజేతలకు ప్రథమ బహుమతి - రు.3000/-, ద్వితీయ బహుమతి రు.2000/- మరియు తృతీయ బహుమతి - రు.1500/- అందజేయబడును. సమ్మటివ్ అసెస్మెంట్ - పరీక్షల కారణంగా గతములో ఇచ్చిన షెడ్యూలు కాకుండా ది.21-12-2024 ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పాతబస్టాండ్, గుంటూరుకు అన్ని యాజమాన్యముల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను పంపవలసినదిగా కలెక్టర్ (పౌర సరఫరాలు) గుంటూరు వారి ఉత్తర్వులననుసరించి సి.వి.రేణుక, జిల్లావిద్యాశాఖాధికారి, గుంటూరు వారు తెలియజేసినారు.

# ట్రాన్స్ఫార్మర్‌లలో కాపర్ వైర్ దొంగలించిన దొంగల అరెస్ట్

**రూ.3.50, లక్షల విలువ గల కాపర్ వైర్ రికవరీ**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వర రావు ఆధ్వర్యంలో వినుకొండ రూరల్ సి.ఐ బి ప్రభాకర్, ఐనవోలు పోలీస్ స్టేషన్ యస్.ఐ. బివి. కృష్ణా రావు సిబ్బంది సహాయముతో పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిసర ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతున్నారనే పిర్యదుల పై. పోలీసులు పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసి నిఘా పెట్టారు. సుమారు ఒక సంవత్సర కాలం నుండి పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను దొంగలించి దానిని తక్కువ రేటుకు ఇనుప కొట్లకు అమ్ముకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాకుండా పల్నాడు జిల్లాలోని శావల్యాపురం, బండ్లమోటు, వినుకొండ, నకరికల్లు, మాచర్ల టౌన్, రొంపిచర్ల , ప్రకాశం జిల్లా లోని దొనకొండ, త్రిపురాంతకం, యర్రగొండపాలెం, పెద్దారవీడు, దర్శి పోలీస్ స్టేషన్ ల పరిధి లోని పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను పగులకొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను చోరీ చేస్తున్నా రు. ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టి కాపర్ వైర్ దొంగిలించిన సంఘటనలకు సంబంధించి పల్నాడు జిల్లాలో 19 కేసులు, ప్రకాశం జిల్లాలో 8 కేసుల్లు. మొత్తం 27 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో కొంతమంది ముద్దాయిల ను పోలీస్. వారిలో దోర్నాల మండలం అనసపాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల పెద్ద యంగయ్య , నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామానికి చెందిన బత్తుల కోటయ్య,, వినుకొండ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఈ వీరబోయిన బాలయ్య, తురిమెళ్ళ గ్రామానికి చెందిన తోటు మరి లక్ష్మీనారాయణ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మొత్తం 350 కేజీల దొంగిలించిన కాపర్ వైర్ ను. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం కాపర్ వైర్ విలువ సుమారు రూ..3.50 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి చోరీ సొత్తును రికవరీ చేసిన వినుకొండ రూరల్ సీఐ ని, ఐనవోలు ఎస్సై ని మరి పోలీస్ సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.